For publishing news
and Promotions
Call us
9985253306
9440662699

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU




అమరావతి, సంపుటి : 8 సంచిక : 37 పేజీలు : 4
Amaravati, Vol: 8, Issue: 37, Pages: 4
ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక వెల : రూ.2.00
Andhra Pradesh CAPITAL's First Telugu Daily Price: Rs.2.00
సోమవారం 02-ఆదివారం 08, అక్టోబర్-2023
Mon 02-Sun 08,Oct-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్



దేవునిదయతో మరో మంచి కార్యక్రమాన్ని ఇవాళ ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమంపై కలెక్టరేట్లు, డివిజన్ కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఇప్పటికే ఓరియంటేషన్ ఇచ్చారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ స్థాయివరకూ కూడా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాముఖ్యత గురించి మీకు నాలుగు మాటలు చెపుతాను. గతంలో ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమం లేదు. గొప్పగా చేయగలుగుతామనే విశ్వాసంతో దీన్ని ప్రారంభిస్తున్నాం.

### ఆరోగ్య సురక్ష- ప్రివెంటివ్ కేర్‌లో నూతన అధ్యాయం.

ప్రివెంటివ్ కేర్‌లో ఇదొక నూతన అధ్యాయం. ఈ స్థాయిలో రాష్ట్రంలో, దేశంలో కూడా ఎవ్వరూ ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు. మనం ధైర్యంగా, సాహసోపేతంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాం. దీనికి కారణం క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వానికున్న సిబ్బందే. ఇవాళ ప్రతి గ్రామంలోనూ 10,032 సచివాలయాల పరిధిలో మనం విలేజ్ క్లినిక్స్‌ను తీసుకువచ్చి.. నిర్వహణలో ఉంచగలిగాం. అదే విధంగా 542 అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా వివిధ మున్సిపాల్టీలలో అందుబాటులోకి తీసుకునిరాగలిగాం. ఇందులో ఉండాల్సిన సిబ్బందిని నియమించాం.

### ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్.

అంతే కాకుండా ప్రివెంటివ్ కేర్‌లో గొప్ప అధ్యాయంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకొచ్చాం. ప్రతిమండలంలో రెండు పీహెచ్‌సీలు ఉండేటట్టుగా చర్యలు తీసుకున్నాం. ప్రతి పీహెచ్‌సీలో ఒక 104 వాహనం, ఇద్దరు డాక్టర్లు ఉండేలా చర్యలు తీసుకున్నాం. మొత్తంగా మండలంలో 4 డాక్టర్లుకూ ఆ మండలంలోని గ్రామాలను సమానంగా పంచాం.

ఆ డాక్టర్లు నిర్దేశిత నాలుగైదు గ్రామాల్లో సేవలు అందిస్తారు. ప్రతి డాక్టరు ఒక రోజు పీహెచ్‌సీలో ఉంటే, రెండో డాక్టరు 104 అంబులెన్స్‌లో తనకు కేటాయించిన గ్రామానికి వెళ్లి విలేజ్ క్లినిక్స్‌తో అనుసంధానమై సేవలందిస్తారు. ప్రతి డాక్టర్ తనకు సంబంధించిన గ్రామానికి నెలకు కనీసం రెండు సార్లు వెళ్లేలా ప్రణాళిక అమలు చేస్తున్నాం. ఒకే డాక్టర్, ఒకే గ్రామానికి నెలకు రెండు సార్లు వెళ్తున్నారు. ఆరు నెలలు అదే కార్యక్రమం చేస్తే.. ఆగ్రామంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యంమీద ఒక అవగాహన డాక్టరుకు ఉ ంటుంది. ఆ తర్వాత ఆ గ్రామానికి వెళ్లేటప్పుడు వారికి కావాల్సిన మందులు తీసుకెళ్లి వారికి అండగా నిలిచే అవకాశం కలుగుతుంది. ఇదిఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్. ఇది కూడా మనం తేగలిగాం.

### వైద్యం కోసం అప్పులు పాలు కాకూడదని-ఆరోగ్యశ్రీ

వీటన్నింటితో పాటు ఆరోగ్య శ్రీని కూడా ప్రతి పేదవాడూ వినియోగించుకునేలా తీర్చిదిద్దాం. వైద్యం కోసం పేదవాళ్లు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని, ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నాం. దీన్ని మనసులో పెట్టుకుని మనం రాకమునుపు 1,056 ప్రోసీజర్స్‌కు పరిమితమైన పరిస్థితుల నుంచి 3256 చికిత్సలను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చి సేవలను అందిస్తున్నాం. నెట్‌వర్క్ ఆస్పత్రులను విస్తరించాం. మనం రాకమునుపు 915 నెట్‌వర్క్ ఆసుపత్రులుంటే ఈరోజు 2200 పైచిలుకు నెట్‌వర్క్ ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకునిరాగలిగాం.

వీటన్నింటి వల్లా పేదవాడికి వైద్యం కోసం అప్పులు పాలయ్యే పరిస్థితి రాకుండా అందుబాటులోకి తీసుకునిరాగలిగాం.

### ఆరోగ్య సురక్ష విలేజ్ మ్యాపింగ్.

ఈ రోజు మనం చేసే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పూర్తిగా గ్రామాన్ని పూర్తిగా మ్యాప్ చేయబోతున్నాం. ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటినీ, జల్లెడ పడుతున్నాం. ఆ ఇంట్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా.. ఆ ఇంటి దగ్గరే 7 రకాల పరీక్షలు అక్కడే చేసేటట్టుగా, వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందిస్తున్నాం. ఆ తర్వాత గ్రామంలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, స్పెషలిస్టు డాక్టర్ల చేత వారికి చికిత్స అందిస్తున్నాం. ఆ తర్వాత వారికి తదుపరి పరీక్షలు అవసరమైతే అవి కూడా చేయించి, వారికి అవసరమైన చికిత్సలు అందిస్తున్నాం. ఆ పేషెంట్‌కు నయం అయ్యే దాకా ఆ పేషెంట్‌ను చేయిపట్టి నడిపిస్తాం. ఇవన్నీ ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో భాగం కాబోతున్నాయి.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ గురించి, వైయస్సార్ ఆరోగ్య ఆసరా గురించి కూడా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తాం. చాలా చోట్ల ఆరోగ్యం బాగాలేకపోతే ఆరోగ్యశ్రీ ఆసుపత్రి ఎక్కడుందో తెలియలేదు ? ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి వెళితే నాకు ఫ్రీగా ట్రీట్‌మెంట్ అందుతుంది. ఆ ఆసుపత్రి ఎక్కుడుందో తెలియదు కాబట్టి నేను వెళ్లలేకపోతున్నాను అనే అనుమానాలన్నీ ఎవరెవరికి ఉన్నాయో వాటిని తీసేస్తూ.. ఆరోగ్య శ్రీ సేవలు ఏరకంగా పొందాలి అనే విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తాం. ఆ ట్రీట్‌మెంట్‌లో ఏమైనా లోపాలు కనిపిస్తే%ా% వాటిని ఎలా ఫిర్యాదు చేయాలన్న విషయాలపై అవగతం, అవగాహన కలిగించే కార్యక్రమం కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జరగబోతుంది.

ఆరోగ్యశ్రీ సేవలు పొందిన తర్వాత సంబంధిత పేషెంటుకు అవసరమైన మందులు అందేలా, ఆ మేరకు పర్యవేక్షణ ఉండేలా తగిన రీతిలో ఆరోగ్య సురక్ష ద్వారా మ్యాపింగ్ చేస్తాం. వీరికి ఎలాంటి సమస్యలేకుండా చూస్తాం. వారికి ఎప్పుడు మందులు కావాలో%ా% అదే సమయానికి మందులు అందేలా, మళ్లీ అవసరమైన చెకప్‌లు చేయించేలా, అవసరమైన చికిత్స లేదా మందులు అందేలా చూస్తాం. ఈ కార్యక్రమాలన్నీ ఆరోగ్య సురక్ష కింద అందిస్తాం. కేన్సర్ , డయాలసిస్ లాంటి పేషెంట్లకు ఖరీదైన మందులు కూడా ఉచితంగా ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తాం. అవి కూడా ఆరోగ్యసురక్షా క్యాంపు తర్వాత మ్యాపింగ్ జరుగుతుంది.

ఇవన్నీ జరిపించడం కోసం ప్రజారోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కీలక పాత్ర పోషించబోతోంది. ఏ పేదవాడు వైద్యంకోసం ఇబ్బంది పడకూడదని చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమాన్ని ఇందులో చేపడుతున్నాం.

### ఆరోగ్య సురక్ష- ఐదు దశలు.

మొత్తం ఐదు దశల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుంది. మొదటి దశ ఇప్పటికే ప్రారంభం అయ్యింది. సెప్టెంబర్ 15 నుంచిజరుగుతోంది. సెప్టెంబరు 30న తొలి క్యాంపు నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో ఐదు దశలలో జరుగుతుంది. తొలిదశలో ప్రతి ఇంటికీ ఆ గ్రామంలో ఉన్న వాలంటీర్, ప్రజా ప్రతినిధులు, గృహసారధులు, జగన్ మీద అభిమానం, ప్రేమ ఉన్నవారు ఎవరైనా పాల్గొనవచ్చు. వీరు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కలిగించవచ్చు. ఏయే టెస్టులు చేస్తారో చెబుతారు. ఏఎన్ఎం, ఆశావర్కర్లు మీ ఇంటికి వచ్చి ఏడు రకాలు టెస్టులు మీకు అందుబాటులోకి ఉంచుతారు. మ్యాపింగ్ చేస్తారు.

ఆ తర్వాత ఫేజ్ 2 ప్రారంభమవుతుంది. రెండో భాగంలో గ్రామంలో విలేజ్ క్లినిక్ రెండు భాగాలుగా విడిపోతుంది. ఒక భాగానికి సీహెచ్‌ఓ, మరొక భాగానికి ఏఎన్ఎం బాధ్యత తీసుకుని ఆశావర్కర్లు, వాలంటీర్లుతో మమేకమై ప్రతి ఇంటికి వెళ్లి జల్లెడ పడతారు. అందులో భాగంగా ప్రతి ఇంటిలోనూ ఏడు రకాల టెస్టులు చేసే ఎక్విప్‌మెంట్‌ను కూడా తీసుకుని పోతారు. ప్రతి ఇంట్లోనూ బీపీ , షుగర్, హిమోగ్లోబిన్ తప్పనిసరిగా పరీక్షలు చేస్తారు. అవసరాన్ని బట్టి యూరిన్, మలేరియా, డెంగ్యూ , కఫం పరీక్షలు చేస్తారు. ఈరకంగా ఏడు రకాల ఎక్విప్‌మెంట్ తీసుకెళ్లి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ టెస్టు చేస్తారు. ఆ తర్వాత ఆరోగ్య శ్రీ యాప్ ద్వారా మ్యాపింగ్ చేస్తారు.

టెస్టు ఫలితాలు ఆధారంగా ఆరోగ్య శిబిరాల్లో వారికి చికిత్సలు అందిస్తారు.

### ఆరోగ్య శ్రీ పై అవగాహన

దీంతో పాటు ఆరోగ్య శ్రీని ఎలా ఉ పయోగించుకోవాలి అన్నదానిపై కూడా పూర్తిగా అవగాహన కల్పిస్తారు. ఆరోగ్య శ్రీ ఆసుపత్రి చికిత్స ఎక్కడ అందుతుంది? ఎలా వెళ్లాలి? ఏదైనా ఇబ్బంది ఉంటే.. ఎవర్ని సంప్రదించాలి? అన్న వివరాలతో కూడా బ్రోచర్‌ను అందిస్తారు. ఫోన్లలో ఆరోగ్య శ్రీ యాప్‌ను కూడా డౌన్లోడ్ చేయిస్తారు. వీటన్నింటి మీద రెండోదశలో మీకు అవగాహన కల్పిస్తారు. గ్రామాల్లో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల రక్తహీనత పై ప్రత్యేక ధ్యాస పెడతారు. వారికి మందులు ఇవ్వడమే కాకుండా వారిని మ్యాపింగ్ చేసి ఫుడ్ సప్లిమెంటేషన్ కూడా జరుగుతుంది.

### తర్వాత మూడో దశ కూడా

ప్రారంభమవుతుంది. హెల్త్ క్యాంపునకు మూడు రోజుల ముందు వాలంటీర్లు, గృహసారధులు ఇలాంటి ఔత్సాహికులు, మన ప్రభుత్వం మీద, ఆరోగ్యశ్రీ పథకం మీద మమకారం ఉ న్నవాళ్లంతా ఏకమై ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కలిగిస్తారు. గ్రామంలో హెల్త్ క్యాంపు ఎప్పుడు నిర్వహిస్తారన్నదానిపై వివరాలు అందిస్తారు. అందరూ హెల్త్ క్యాంపులో పాల్గొనాలని చెబుతారు. ఫేజ్ 2లో ఇచ్చిన టోకెన్ నెంబర్లు ఉన్నవాళ్లు రావాలని వివరిస్తారు. టోకెన్ లేకపోయినా%ా% వైద్యం అవసరమైతే వారు కూడా హెల్త్ క్యాంపులకు రావచ్చని వివరిస్తారు.

హెల్త్ క్యాంపు నిర్వహించే రోజు పేజ్ 4 న వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, ఆశావర్కర్లు, సీహెచ్‌ఓలు, ఔత్సాహికులు మమేకమవుతారు. అందరూ భాగస్వాములవుతారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ అన్నిరకాలుగా జాగ్రత్తగా చూసుకోవడంతోపాటు వారికి అవసరమైనపరీక్షలు అన్ని చేయించడం, డాక్టర్లతో వారికి చికిత్స, మందులు ఇప్పించడంతో పాటు అవ్వాతాతలకు కంటి పరీక్షలు చేసి, వారికి కళ్లజోళ్ల ఇచ్చే కార్యక్రమం కూడా జగనన్న సురక్షలో భాగస్వామ్యం చేస్తున్నాం.

ఇదంతా అయిన తర్వాత ఎవరైతే ఆరోగ్య శ్రీ కింద గతంలో సేవలు పొందారో వాళ్లందరినీ మ్యాపింగ్ చేస్తారు. ఇంకా ఆరోగ్యశ్రీ సేవలు పొందాల్సిన వారిని కూడా మ్యాపింగ్ చేస్తారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఉన్న డాక్టరు ,విలేజ్ క్లినిక్ వీరిని మ్యాపింగ్ చేసి%ా% బాధ్యత తీసుకుని దగ్గరుండి వీరిని వాలంటీర్ల సహాయంతో వాళ్లకు తగిన వైద్యం అందించే చర్యలు తీసుకుంటారు. చికిత్స తీసుకున్నవారికి తదనంతర సేవలు సరిగ్గా అందుతున్నాయా? లేవా? ఆరోగ్య శ్రీ సేవలు అందాల్సిన వారికి ఎలా అందించాలి? ఈరెండు అంశాలపై కూడా సురక్షలో ప్రత్యేక దృష్టి పెడతారు. ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఈ సేవలన్నీ కూడా అందుతాయి. ఈ కార్యక్రమాలు అన్నీ హెల్త్ క్యాంపులో చేస్తారు.

ఐదో దశ చాలా ముఖ్యమైనది. చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం. ఆరోగ్యశ్రీ పొందిన వాళ్లను చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం ఈ దశలో జరుగుతుంది. ఇందులో సురక్ష క్యాంపుల్లో గుర్తించిన వారికి నయం అయ్యేంత వరకూ చేయూత నిస్తారు. సిబ్బంది ఓనర్ షిప్ తీసుకోవాలి, బాధ్యతాయుతంగా ఉండాలి. వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు, సీహెచ్‌ఓలు, ఇతర సిబ్బంది ఓనర్‌షిప్ తీసుకోవాలి. ప్రతి అడుగులోనూ చికిత్సలు వారికి అందడమే కాదు, ఆ తర్వాత కూడా వారికి సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత వీరందరిపైనా ఉంది. ఇది ఐదో ఫేజ్ లో జరుగుతుంది. ఈ ఐదు దశలను క్రోడీకరించి%ా% జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకొస్తున్నాం. ఇప్పటికే దీనిపై అవగాహన కల్గించే కార్యక్రమం జరిగింది. ఇవాళ గ్రామస్థాయి నుంచి నెట్ వర్క్ అంతా కనెక్ట్ అయి ఉంది, అందరూ భాగస్వామ్యులై ఉన్నారు. వీరందరికీ ఈ కార్యక్రమం ప్రాముఖ్యత అర్థం కావాలనే ఉద్దేశ్యంతో మరోసారి అందరికీ విపులంగా వివరించాను. మీ అందరూ సహాయ సహకారాలు అందించి.. ఓనర్‌షిప్ తీసుకుని, పూర్తిగా ఇన్‌వాల్వ్ అయి ప్రతి పేదవాడికి తోడుగా ఉన్నామన్న భరోసా ఇవ్వగలిగితే వారికి మంచి జరుగుతుంది.

అందరూ ఈ కార్యక్రమంలో ఓనర్‌షిప్ తీసుకుని, భాగస్వాములు కావాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం బాగా జరగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్, ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్(ఆశా), అసోసియేషన్ ఆఫ్ నెట్ వర్క్ హాస్పిటల్స్ ఆఫ్ ఏపీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వాళ్లు కూడా పాల్గొంటున్నారు. వాళ్లంతా మనస్ఫూర్తిగా ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతూ.. సహకారం అందిస్తున్నందుకు వారందరికీ నా తరపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

FOR ALL YOUR INSURNCE
& INVESTMENT
EDUCATION NEEDS
CALL NAVEEN
9008640610
ATTENTION NRI's
We understand your
insurence needs at home,
write to us at
naveendesai@gmail.com

# రాజధాని వార్తలు

## సనాతనమా ? సంస్కరణలా ?

చంద్రయాన్ –3 తో ఏదేశం దక్కించుకోలేని సక్సెస్ ను అందుకున్నామని జబ్బలు చరుస్తున్న మనం సనాతనమా ? సంస్కరణలా అంటే మాత్రం సనాతనమే అని క్రూరత్వాన్ని ప్రదర్శించడం వేదనాభరితం. ఒకప్పుడు కాలినడకన, మరొకప్పుడు ఎడ్లబండి, లేదా గుర్రం మీద ప్రయాణించే మానవులు ఇప్పుడు విమానాలు, సూపర్సోనిక్ లే కాకుండా రాకెట్లతో గ్రహాలపైకి ప్రయాణించి, గ్రహాంతవాసులకోసం అన్వేషిస్తున్నారు. తోటి మనిషి తనలా గౌరవానికి, స్వేచ్ఛకు పాత్రుడన్న కనీస మనిషితత్వం నుంచి దూరంగా జరిగి ఆధిపత్యం, అణచివేతలకు పాల్పడుతూ%ౌా% గ్రహాంతరవాసుల కోసం వెతకడం వెర్రి కాదా... ఈ మధ్య చాలా మంది సనాతనమంటే మతం అని చెబుతున్నారు. వాస్తవానికి ఎవరికైనా ఏ మతాన్ని ఆచరించుకునే స్వేచ్ఛ మనకు ఉంది. అయితే మతం పేరుతో కులాలు, కులాల జాబితాలో అధికులు, అల్పులు పుట్టుకతోనే ఉన్నారని వేదాలు, పుక్కింటి పురాణాలపేరుతో తోటివారిపై అఘాయిత్యాలకు, దుర్మార్గాలకు పాల్పడటమే కాకుండా జనాభాలో సగం అయిన మహిళలను వెనక్కి నెట్టడం, బాల్యవివాహాలు, సతీసహగమనలను ప్రోత్సహించడం వల్లే సనాతనం విమర్శలు ఎదుర్కొంటోంది.

వేషం, భాష మార్చుకుని ఆధునికత అనుకుంటే ఏ ప్రయోజనం ? మనస్సుల్లో మానవత్వం లేకుండా.. చదివిన చదువుకు సార్థకత సమత, మమత ఉన్నప్పుడే కదా.. ఇన్ని వేల ఏళ్లు గడిచిన తర్వాతకూడా సమాజంలో అతికొద్ది మంది అన్ని హొదాలు అనుభవించడం, అత్యధికులు హీనంగా బ్రతకడం మానవత్వానికి నామూషీ కాదా ..ఇంకా అదే కావాలనడం దుర్మార్గం కాక మరేమవుతుంది?

సనాతనం ప్రకారం భూమి బల్లపరుపుగా ఉంటుంది.. భూమిచుట్టూ సూర్యుడు తిరుగుతాడు.. అందువల్ల సముద్రాలు దాటకూడదు. కానీ ఇప్పుడు ఏ సనాతన వాది అయినా విదేశాలు వెళ్లకుండా ఉంటున్నాడా ? అక్కడే సెటిల్ అయ్యి, ఇక్కడి సనాతనం అంతరిస్తుందని గుండెలు బాదుకోవడం ద్వంద్వ ప్రమాణాలు కాదా ? చదువుతోపాటు సంస్కారం అబ్బాలి, ఆ సంస్కారం సంస్కరణలకు పురికొల్పాలి అంతేకాని, దారుణాలను ప్రోత్సహించేవిధంగా ఉండకూడదు.

సంస్కరణల విశయానికి వస్తే అన్ని మతాల్లోనూ సంస్కరణలు జరగాల్సిందే.. అయితే అన్నింటికంటే ఎక్కువ సంస్కరణలు జరగాల్సింది మాత్రం హిందూ మతంలోనే. హిందువులంతా కలసి మెలసి ఉంటే వైభవంగా ఉంటుంది. అది ఎప్పుడైతే కులాలతో లింకు అయ్యిందో అప్పుడే అది తన ప్రాభవాన్ని కోల్పోయింది. కులాల సంకెళ్లను తెప్పుకున్న వేళ హిందూ మతం అజరామరంగా వెలుగొందుతుంది.
సనాతనం పేరుతో దురాచారాలను ప్రోత్సహిస్తే హిందూమతమే కాదు.. దేశం కూడా తిరోగమనం చెందుతుంది. ప్రపంచ దేశాల్లో భారత్ నవ్వుల పాలవుతుంది.

rajadhanivartalu.com
9440662699

# ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులు

**ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులు – వారిని స్మరించుకోవడం మన విధి: ఆం.ప్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సాకారమైంది: పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి రోజా**

**గాంధీ జయంతి నాడు స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తి చిహ్నం ట్రిబ్యూట్ వాల్ కు భూమి పూజ చేయడం గొప్ప శుభ పరిణామం: కలెక్టర్**



తిరుపతి, అక్టోబర్02: స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం నివాళి గోడ నిర్మాణానికి గాంధీ జయంతి రోజున భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, నేడు మనం స్వేచ్ఛగా స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాము అంటే ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలమే అని, భావి తరాలకు వారి గురించి తెలియజేయుటకు ఈ స్ఫూర్తిని తెలిపేలా నివాళిగోడ ఉపయోగపడుతుందని రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరైన ప్రముఖులు సంయుక్తంగా అన్నారు.

సోమవారం ఉదయం గాంధీ జయంతి సందర్భంగా చక్ర విజన్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ వారు స్థానిక తిరుపతి శిల్పారామం నందు స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం "నివాళి గోడ (ట్రిబ్యూట్ వాల్)" నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌ. రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి, గౌ. ఆం.ప్ర రాష్ట్ర శాసన సభ స్పీకర్, పుదుచ్చేరి స్పీకర్ ఏంబలం ఆర్ సెల్వం తో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వీరితో పాటు తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, తిరుపతి నగర మేయర్ శిరీష, సిఈఓ రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ శ్యామ్ సుందర్ రెడ్డి,చక్ర ఫౌండేషన్ రాజశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆం.ప్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గాంధీ జయంతి నాడు నివాళి గోడ భూమిపూజ లో నాకు పాలుపంచుకునే అవకాశం కల్పించిన మంత్రికి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి చక్ర ఫౌండేషన్ వారి సహకారం మరువలేనిది అని, ఈ నాటి స్వేచ్ఛా వాయువులు నాటి స్వాతంత్ర్య సమర యోధుల, దేశభక్తుల ప్రాణ త్యాగంతో సాకారమయ్యాయని అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు లతో పాటు, అహింసా వాది మన మహాత్మా గాంధీ తదితర త్యాగధనుల త్యాగ ఫలాల ద్వారా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. వారిని స్మరించుకోవడం వారిని అనుసరించడం మన బాధ్యత అని అన్నారు. దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం రావాలని, గ్రామ స్వరాజ్యం రావాలని తపన పడిన మన మహాత్మా గాంధీజీ కలలు నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా సాకారం అయిందని అన్నారు. గ్రామ స్వరాజ్యం సాకరంలో మన రాష్ట్రం దేశంలోనే ముందుందని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పాలనలో పలు సంక్షేమ పథకాలను కుల మత వర్గ పార్టీ వివక్షత లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా పేదలకు నిష్పాక్షికంగా నేరుగా లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

మంత్రి రోజా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం స్ఫూర్తి చిహ్నంగా నివాళి గోడ నిర్మాణానికి గాంధీ జయంతి రోజున భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేడు మనం స్వేచ్ఛగా ఉన్నామంటే స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలమే. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనుమతితో, చక్ర ఫౌండేషన్ వారి సహకారంతో నేడు ట్రిబ్యూట్ వాల్ ఏర్పాటుకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టడం జరిగిందనీ, విజయవాడ, విశాఖ పట్నం లో మరో రెండు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గాంధీ జయంతి రోజున ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది గోడ కాదు గుడి లా దీనిని పవిత్రంగా భావిస్తున్నానని అన్నారు. మొదట పాండిచ్చేరి లో నివాళి గోడ ను చక్ర ఫౌండేషన్ వారు ఏర్పాటు చేశారని గౌ. ప్రధాన మంత్రి సందర్శించి అభినందించారని, మరో 75 ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని వారికి సూచించారని అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతం లో మన రాష్ట్రంలో ఇలాంటి ట్రిబ్యూట్ వాల్ ఏర్పాటు చెయ్యడం ఇదే మొదటి సారి అనీ, ఈ నివాళి గోడ పై పలు దేశ భక్తుల, దేశ, రాష్ట్ర స్వాతంత్ర్య సమర యోధుల పేర్లు ఉంటాయని, క్యూ ఆర్ కోడ్ కు అనుసంధానం అయి ఉంటుందని, దీనిని స్కాన్ చేసినప్పుడు సదరు స్వాతంత్ర్య సమర యోధుల పూర్తి వివరాలు వస్తాయని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సాకారమైందని అన్నారు. అందుకే ఈ జిల్లాలో ఉన్న ప్రతీ పాఠశాల విద్యార్థి, విద్యార్థినులు, యువతకు...ఈ ట్రిబ్యూట్ వాల్ దేవాలయాన్ని చూపించిహా, సందర్శింపచేసి రాబోయే తరాలకు ఈ మహనీయుల స్ఫూర్తిని వ్యాపింపచేయాలని కోరుతున్నాను అని, మేము అడగ్గానే చక్ర ఫౌండేషన్ ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

పుదుచ్చేరి స్పీకర్ ఆర్ సెల్వం మాట్లాడుతూ చక్ర ఫౌండేషన్ వారి సహకారంతో నేడు స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం నివాళి గోడ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి రోజా తదితరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తి అడుగంటుతున్న రోజుల్లో మన దేశానికి స్వాతంత్ర్య సాధన కొరకు ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మన రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి రోజా గారు స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం నివాళి గోడ నిర్మాణాన్ని సంకల్పించడం జరిగిందనీ, అందులోనూ ముందుగా మన తిరుపతి జిల్లాలో దీనిని రద్దీగా ఉండే శిల్పారామంలో ఏర్పాటు చేసేందుకు గాంధీ జయంతి రోజున భూమి పూజ చేయడం గొప్ప శుభ పరిణామమని, మరొక రెండు విజయవాడ, విశాఖ పట్నం జిల్లాల్లో ఏర్పాటు చేస్తుండడం వలన స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ప్రముఖుల గురించి తెలుసుకునేలా క్యూ ఆర్ కోడ్ ఏర్పాటుతో పూర్తి సమాచారం అందుబాటుతో దేశ భక్తి పెంపొందించేలా చర్యలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు.

ఎంపీ లు గురుమూర్తి, రెడ్డప్ప మేయర్ శిరీషలు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని అన్నారు. నిత్యం సుమారు లక్ష మందికి పైగా సందర్శించే తిరుపతి నగరంలో ఇలాంటి "ట్రిబ్యూట్ వాల్" నిర్మించడం వలన స్వాతంత్ర్య సమరయోధుల గూర్చి ఎక్కువ మంది తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ట్రిబ్యూట్ వాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి రోజా గారికి అలాగే ఈ వాల్ నిర్మించేందుకు ముందుకొచ్చిన చక్రా ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబర్చిన వారికి మొమెంటోలు అందచేసి సత్కరించారు. అలాగే దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న కుటుంబాలను, కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను మంత్రి, స్పీకర్ కలిసి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఆర్డీ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, శిల్పారామం ఏవో ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.రాజధాని వార్తలు,

విజయవాడ: సీనియర్ పోలీస్ ఆఫీసర్ , ఏపీ సీఐడీ చీఫ్ ఎన్ సంజయ్ టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్టు చేశారు. దీనిలో ఏముంది అంటారా ? తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అవ్వడం మామూలు విషయం కాదు. కారణం వైఎస్ఆర్ హయాంలో చంద్రబాబును ఎవరూ అరెస్టు చెయ్యలేకపోయారు. తనపై 27 కేసులు పెట్టినా ఏమీ చెయ్యలేకపోయారని స్వయంగా చంద్రబాబే చాలా సార్లు అన్నారు. అలాంటి చంద్రబాబును ఓ సీఐడీ అధికారి సంజయ్ అరెస్టు చెసి, తన వాదన బలంగా వినిపించారు. మరో విషయం ఏమంటే 2004లో వైఎస్ రాజశేఖర రెడ్డి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు కాల్పుల కేసులో నందమూరి బాలకృష్ణను కూడా ఆయనే అరెస్టు చేశారు. ఇప్పుడు వైఎస్ఆర్ కొడుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబును అరెస్టు చేయడం.

త్వరలో చంద్రబాబు కొడుకు నారా లోకేష్ని కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి అన్నట్లుగా సంజయ్ ప్రెస్మీట్లో చెప్పారు. 1996 బ్యాచ్ %ఖూా% ఆఫీసర్ అయిన సంజయ్ ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (%ూాజ×ణ%)కి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్గా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 9 ఉదయం 6 గంటల సమయంలో చంద్రబాబును అరెస్టు చెయ్యడంతోనే ఎవరా ఆఫీసర్ అని చాలా మంది గూగుల్లో సెర్చ్ చేశారు. %ూా% స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ స్కామ్ కేసులో చంద్రబాబు రూ.371 కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని సంజయ్ తెలిపారు.

2004లో హైదరాబాద్లో కొంతమందిపై రివాల్వర్తో దాడి చేశారనే ఆరోపణలతో . ప్రస్తుతం హిందూపూర్ ఎమ్మెల్యేగా ఉన్నబాలకృష్ణను సంజయ్ అరెస్టు చేసి కొన్ని కీలక ఆధారాలు సేకరించారు. అప్పట్లో ఆయన హైదరాబాద్ వెస్ట్ జోన్లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ఉన్నారు.

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ స్కామ్ కేసులో చంద్రబాబును అరెస్టు చెయ్యడంపై ఉదయం 9 గంటల నుంచి విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు వాడివేడిగా జరుగుతున్నాయి. ఉదయం 10.30కి చిన్న బ్రేక్ ఇచ్చారు. బ్రేక్ తర్వాత మళ్లీ 11 గంటలకు వాదనలు కొనసాగాయి. మళ్లీ 12 గంటలకు లంచ్ బ్రేక్ ఇచ్చారు. లంచ్ బ్రేక్కి ముందు వాదనలు హొరాహొరీగా జరిగాయి. అదే రోజు శనివారం సాయంత్రం (9-09-2023 న)ఏసీబీ కోర్టు తీర్పులో చంద్రబాబు కు 14 రోజుల రిమాండ్ విధించారు.

– సాదిక్ షేక్



# కాపాడాల్సిన వక్ఫ్ బోర్డు అధికారులే...



**- కాపాడాల్సిన వక్ఫ్ బోర్డు అధికారులే 500 కోట్ల పోరంకి ఖాజీ మన్యం 50 ఎకరాలు 40 లక్షలకు అమ్మేశారు .......మళ్లీ అదే వ్యక్తికి 300 కోట్ల ఖాజీ మన్యం రెండు కోట్ల 40 లక్షల అమ్మేశారు**

**- వక్ఫ్ భూములు హోల్సేల్ గా అమ్మేస్తున్న వక్ఫ్ సంస్థ ను నాశనం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- పోరంకి నిడమానూరు ఖాజీమాన్యం వక్ఫ్ బోర్డు భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి.**

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ ఇంతియాజ్ కు అల్తాఫ్ బాబా వినతి**

విజయవాడ: రాష్ట్రవ్యాప్తంగా అక్రమార్కుల చెరలో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఇంతియాజ్ కు వినతిపత్రం సమర్పించారు అల్తాఫ్ బాబా.

ఖాజీ సర్వీస్,ఇనాం భూములు అయినటువంటి నిడమనూరు,విజయవాడ సర్వే నెం. 201 నుండి 203/2 వరకు 39.16 సెంట్ల వరకు ఆక్రమణ చరలో ఉన్నాయని తెలిపారు.వక్ఫ్ బోర్డు అక్రమంగా విక్రయించిన ఈ ఆస్తి 20 ఏళ్లుగా కోర్టులో ఉంది.ప్రస్తుత ఆస్తి విలువ ఎకరానికి దాదాపు 8 కోట్లు అంటే రూ.300 కోట్లను వక్ఫ్ బోర్డు అతి తక్కువ మొత్తానికి రూ. ఎకరాకు 6 లక్షలు. చొప్పున ,39.16 ఏకరాలకు గాను,2 కోట్ల 40 లక్షల రూపాయలు తీసుకొని ధారాదత్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో ఇదే వ్యక్తి కి పోరంకి లో కూడా కోట్ల విలువైన భూమిని కేవలం నామమాత్రపు రుసుము కు కట్టబెట్టారని, దీనిలో వక్ఫ్ బోర్డు ను నాశనం చేయాలని కొందరి అధికారుల దురుద్దేశం మరియు కేవలం తమ జేబులో నింపుకోవాలి స్వార్ధ ప్రయోజనాలే అని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

కాబట్టి వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని వక్ఫ్ బోర్డు లో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాలని, కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులకు కాపాడాలని వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సీఈవో,గవర్నమెంట్ ఖాజీ హబీబుల్లా హుసేని, తదితరులు పాల్గొన్నారు.

- సాదిక్ షేక్

# కెనడా కాలేజీలు, వర్సిటీలకు భారత విద్యార్థుల అవసరమే ఎక్కువ!



న్యూఢిల్లీ: ఖలిస్తానీ తీవ్రవాది హరదీప్ సింగ్ నిజ్జర్ హత్యతో కెనడా, భారత దేశాల మధ్య సంబంధాలు ఇటీవల అనూహ్య మార్గంలో పయనిస్తున్నాయి. కెనడా ఉన్నత విద్యాసంస్థల్లో భారతదేశం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతున్న కారణంగా కెనడాలోని ఖలిస్తానీ తీవ్రవాదుల భారత వ్యతిరేక ప్రకటనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

19వ శతాబ్దం చివరి నుంచీ కెనడాతో పంజాబ్ రాష్ట్రానికి నాటి (బ్రిటిష్ ఇండియా కాలం) నుంచీ చారిత్రకంగా సంబంధాలు ఉండడంతో–తమిళులకు శ్రీలంక ఎలాగో, పంజాబీలకు కెనడా ఇంకా అంతకన్నా ఎక్కువ ఆసక్తి ఉన్న ప్రాంతంగా మారింది. గత పదేళ్లుగా ఏటా కెనడా కాలేజీలు, యూనివర్సిటీల్లో చేరుతున్న విద్యార్థుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారే సింహభాగం అనేది తెలిసిందే. భారత విద్యార్థులు కెనడలో తమ విద్యాభ్యాసానికి చేస్తున్న వ్యయం (కోట్లాది డాలర్లు) అక్కడి ప్రావిన్సులను (రాష్ట్రాలను) ఆర్థికంగా నిలబెడుతోంది. ప్లస్ టూ తర్వాత, గ్రాడ్యుయేషన్, పీజీ కోర్సుల కోసం కెనడా వెళ్లి చదువుతున్న భారత విద్యార్థులు ఏటా దాదాపు 20 బిలియన్ల డాలర్లు (2000 కోట్ల డాలర్లు) ఖర్చుచేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో డబ్బు ఇండియా నుంచి కెనడాకు రావడంతో రెండు దేశాల మధ్య సంబంధాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో అక్కడి విద్యాసంస్థలకు కెనడా సర్కారు కన్నా భారత విద్యార్థులే ఎక్కువ మొత్తంలో ఫీజుల రూపంలో నిధులు సమకూర్చుతున్నారంటే–కెనడాలో భారత్ నుంచి వచ్చే అంతర్జాతీయ విద్యార్థులకు ప్రాముఖ్యం ఎంతో అర్థమౌతోంది. కెనడా కాలేజీల్లో స్థానిక విద్యార్థులు చెల్లించే ఫీజులకు మూడు రెట్లు ఎక్కువ ఫీజులను భారత విద్యార్థులు చెల్లిస్తున్నారని కొన్ని సంస్థలు అంచనా వేస్తున్నాయి. అంటే కెనడా ఉన్నత విద్యాసంస్థలు వసూలు చేసే అన్ని రకాల ట్యూషన్ ఫీజుల మొత్తంలో 76 శాతం భారత విద్యార్థుల నుంచే వస్తోందన్న మాట. ముఖ్యంగా ఒంటారియో ప్రావిన్సులోని విద్యాసంస్థలన్నీ భారత విద్యార్థుల ఫీజుల డబ్బుతోనే నడుస్తున్నాయని వార్తలొస్తున్నాయి.

అంతర్జాతీయ విద్యార్థుల నుంచి కెనడా ఆర్థికవ్యవస్థలోకి 22.3 బిలియన్ డాలర్లు 2022 మార్చిలో కెనడా కాలేజీలు, వర్సిటీల ఆర్థిక పరిస్థితి, విద్యార్థుల సంఖ్యపై చేసిన ఒక విశ్లేషణ ప్రకారం%--%ఈ ఉత్తర అమెరికా ఫెడరల్ దేశంలో చదువుకునే విదేశీ విద్యార్థులు ఆ దేశ ఆర్థిక వ్యవస్థలోకి ఫీజులు, ఇతర ఖర్చుల రూపంలో 22.3 బిలియన్ (2230 కోట్ల డాలర్లు) డాలర్ల సొమ్ము పంపుతున్నారు. అంటే, కెనడా ప్రతి సంవత్సరం ఇతర దేశాలకు ఆటోమొబైల్ విడిభాగాలు, కలప, విమానాల ఎగుమతుల ద్వారా సంపాదించేదాని కన్నా అంతర్జాతీయ విద్యార్థులు చెల్లించేదే ఎక్కువ. ఇక సంఖ్య విషయానికి వస్తే 1990ల చివర్లో కెనడాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థుల సంఖ్య 40 వేలు కాగా, 2020–21 నాటికి ఈ సంఖ్య 4,20,000కు పెరిగింది. 2009 నుంచీ కెనడా కాలేజీలు, యూనివర్సిటీల్లో చేరి చదువులు పూర్తిచేసుకునే పంజాబీ, ఇతర భారత రాష్ట్రాల విద్యార్థుల సంఖ్య వేగం పుంజుకుంది. ఇండియా నుంచే గాక ఇతర దేశాల నుంచి వచ్చి కెనడాలో చదువుకునే విద్యార్థులు కూడా ఉన్నారు. 2021%--%22లో కెనడాలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో చేరిన విద్యార్థుల్లో విదేశీ స్టూడెంట్ల సంఖ్య 17.6 శాతం ఉండగా, కెనడా కాలేజీల్లో ఈ అంతర్జాతీయ విద్యార్థుల వాటా 22 శాతం ఉంది. ఒంటారియా ప్రావిన్స్ కాలేజీల్లో ఇలాంటి విద్యార్థుల ప్రవేశాల సంఖ్య 2016–17, 2019–20 మధ్య కాలంలో రెట్టింపు కావడం విశేషం. మరో ఆసక్తికర విషయం ఏమంటే%--%ఇండియాలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల సంఖ్యతో పోల్చితే దానికి ఆరు రెట్ల సంఖ్యలో భారత యువతీయువకులు విదేశీ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో చేరుతున్నారని ఎడ్యుకేషన్ కన్సల్టెంగ్ సంస్థ ఒకటి అంచనా వేసింది. ఇలా విదేశీ ఉన్నత విద్యాసంస్థల్లో చేరే ఇండియన్ స్టూడెంట్స్ సంఖ్య ఇటీవల 7,70,000కు చేరింది. 2024 నాటికి పాశ్చాత్య దేశాలు సహా విదేశాలకు పోయి అక్కడ ఉన్నత విద్యనభ్యసించేవారి సంఖ్య 18 లక్షలకు చేరుతుందని అంచనా.

RAJADHANIVARTALU.COM








| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| జగనన్న అమ్మ ఒడి – పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067.28 | లేదు |
| జగనన్న విద్యా కానుక – ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| జగనన్న గోరు ముద్ద (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) సంవత్సరానికి దాదాపు రూ.1,800 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ, మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ – మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నీచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్) / 22,344 (స్కూల్స్) | 3,669.00 / 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ – ఏటా రూ.1,800 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) – ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32.00 | లేదు |
| డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ... – 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో టాబ్‌లు.. | 5,18,740 | 685.87 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ – జగనన్న విద్యా దీవెన – పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| జగనన్న వసతి దీవెన – వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,275.76 | |
| జగనన్న విదేశీ విద్యా దీవెన – వరల్డ్ QS, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా – చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| మొత్తం | రూ. 66,722.36 కోట్లు | | |

# వెలుతురు సూర్యుడు మహా ప్రవక్త ముహమ్మద్(స)

వెలుతురు సూర్యుడు మహా ప్రవక్త ముహమ్మద్(స)
-వ్యాసకర్త: కవి కరీముల్లా

నేటికి పదిహేను వందల సంవత్సరాల క్రితం అరేబియా ప్రాంతం హింసకు,దౌర్జన్యాలకు,వ్యసనాలకు, మూఢాచారాలు,మూఢనమ్మకాలకు ఆలవాలమై ఉండేది.ఎటుచూసినా అరేబియా ధనిక భూస్వాముల పీడన,అణచివేతల బారిన పడ్డ పీడిత జనం హాహాకారాలే విన్పించేవి.నల్లజాతికి చెందిన ప్రజల్ని బానిసలుగా చేసుకున్న అరబ్బు అసమసమాజం స్త్రీలను పశువుల కన్నా హీనంగా చూసేది.సరిగ్గా అదే కాలంలో యావత్ ప్రపంచం ఇలాంటి అవలక్షణాలతో అంధకారంలో ఉండేది. ఇలాంటి సమయంలో అరేబియాలోని మక్కాలో వీటిని నిరసిస్తూ ఓ విప్లవ స్వరం విన్పించింది.ఆ స్వరమే ఇస్లాం ప్రవక్త ముహమ్మద్(స).

ఆయన తన ప్రగతిశీల భావాలతో యావత్ సమాజాన్ని మేల్కొలిపారు.నాటి సమాజంలోని పేదలు,దళితులు, పీడితులు ఆయన్ని అనుసరించారు.పుట్టుకరీత్యా మనుషుల్లో అధికులు,అల్పులు లేరు.తెల్లజాతి వారికి నల్లజాతి వారిపై ,నల్లజాతి వారికి తెల్లజాతి వారిపై,అరబ్బులకు అరబ్బేతరులకు,అరబ్బేతరులకు అరబ్బులపై కాని ఎలాంటి ఆధిక్యత లేదు.అల్లాహ్ దృష్టిలో మానవులంతా సమానులే. నేను మొత్తం మానవజాతికి సన్మార్గం చూపేందుకు,హితోపదేశం గరిపేందుకు వచ్చిన అంతిమ దైవప్రవక్తను. మనిషి తలవంచాల్సింది ఆ సృష్టికర్తకే తప్ప సృష్టితాలకో,ధనికులకో,పెత్తందార్లకో కాదు అంటూ ఏకేశ్వరత్వానికి, సామాజిక సమానత్వంకై ప్రవక్త ముహమ్మద్(స)ఇచ్చిన పిలుపు అరబ్బు ధనిక సర్దార్లకు ఆగ్రహం తెప్పించింది.అప్పటినుండి ఆయనపై భౌతిక, మానసిక దాడులు మొదలయ్యాయి. ఆయన వేటికీ వెరవలేదు.ఒక్కోసారి బహుదైవారాధకులు విసిరిన రాళ్ల దెబ్బలతో శరీరం రక్తసిక్తమయ్యేది.ఒంటె పేగులు తెచ్చి ఆయన మెడలో వేసి లాగేవారు.కానీ ఆయన ఎవ్వరినీ శపించేవారు కాదు.చివరికి ఆయన వారిపై చూపిన ప్రేమ ముందు కఠినాతికఠినమైన అరబ్బు సమాజం తలవంచక తప్పలేదు.క్రమంగా మొత్తం అరేబియా సమాజం ఆయన అనుసరణీయ సమాజమైంది.

అప్పటినుండి ఇస్లాం ప్రవక్త సాధించిన సామాజిక సమానత్వం మొత్తం ప్రపంచాన్ని నివ్వెరపర్చింది.అప్పటివరకూ బానిసలుగా పరిగణించబడ్డ నీగ్రోజాతి ప్రజలు అరబ్బులకు సమానమయ్యారు.అత్యంత పవిత్రమైన కాబా మస్జిద్ పైకప్పుపై నల్లజాతికి చెందిన బిలాల్(ర)ను ఎక్కి తొలి అజాన్ ఇవ్వమని ప్రవక్త ఆదేశించారు. హజ్రత్ బిలాల్ కళ్ల అశ్రు పూరితాలయ్యాయి.ఎంతో ఉద్వేగంతో ఆయన అజాన్ ఇస్తుంటే అగ్రవర్ణ భావజాలం కల అరబ్బులలో కలకలం రేగింది.అప్పుడు ప్రవక్త వారిని ఉద్దేశించి 'మనం అల్లాహ్ కు కృతజ్ఞతలు తెల్పుకోవాలి.ఆయన మిమ్మల్ని అజ్ఞాన కాలపు చెడుల నుండి,అహంకారాల నుండి రక్షించాడు అని పలకగా అరబ్బుల హృదయాలు పశ్చాత్తాపంతో కరిగిపోయాయి క్షమాపణ కోరారు.అప్పటినుండి అరబ్బులు నీగ్రో ప్రజల ముందు నిలబడి ఓ నా ప్రియమైన సోదరా!అంటూ గౌరవించేవారు.అంతేకాక తమ కుమార్తెలను నీగ్రోలకు ఇచ్చి వివాహాలు చేసేవారు.కనుకే ప్రఖ్యాత యూరోపియన్ చరిత్రకారుడు లామర్టైన్ తన 'హిస్టరీ డిలా టర్క్'లో ప్రవక్త ముహమ్మద్(స)ను ఇలా ప్రస్తుతించాడు."ప్రపంచంలో ప్రతిభావంతులైన వారు ఆయుధాలు సృష్టించారు.చట్టాలు చేసారు.రాజ్యాలు స్థాపించారు.అవన్నీ భౌతిక శక్తియుక్తులకు సంబంధించినటువంటివి కనుకనే అవన్నీ అనతికాలంలోనే కూలిపోయాయి.కాని ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ తన నైతికశక్తితో మహాసైన్యాల పునాదులు కదిలించడమే గాక లక్షలాది మనుషుల్ని చలింపజేశాడు.అన్నిటికంటే ముఖ్యంగా బలిపీఠాల్ని,దేవతలను,మతాలను,భావాలను,నమ్మకాలను,ఆత్మలను స్థానభ్రంశం చేశాడు".

మొత్తం పరిస్థితులు మారిపోయి యావత్ అరేబియా సమాజం ఆయన జీవించి ఉన్న కాలంలోనే ఆయన వెనుక నడుస్తున్నా అంతిమ ప్రవక్త ముహమ్మద్(స) నిరాడంబరత,స్వచ్ఛత మారలేదు.పగలంతా పరిశ్రమించి మెత్తటి పరుపులపై గాక ఖర్జూరపు చాపపై పడుకునేవారు.స్త్రీలు మన తల్లులు,చెల్లెళ్లు,కూతుర్లు అంటూ స్త్రీల హక్కుల గురించి మాట్లాడేవారు.ధర్మం ప్రకారం పురుషులకు కల అన్ని హక్కులు స్త్రీలకూ ఉన్నాయని చెప్పి అరబ్బు పురుష సమాజాన్ని సంస్కరించారు.ప్రతి పురుషుడు తన గృహంలో ప్రవేశించే ముందు తన భార్యకు సలాం చేసి మరీ వెళ్లాలని చెప్పి పురుషాహంకారాన్ని తుత్తునియలు చేశారు.బాల్యంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ అనాథ బాలునిగా మొదలైన ఆయన జీవితం ప్రవక్తగా మక్కా నుండి బహిష్కరించబడి ఓ వలసవాసిగా సాగి మానవ జీవన మూలాలకు సంబంధించిన అత్యున్నత సత్యాలను కనుగొన్నది.తన జీవితపర్యంతం దుర్మార్గుల హింసకు గురౌతూ కూడా శాంతి,ప్రేమ,కరుణలతో తన జీవితకాలంలోనే తన చుట్టూ ఉన్న సమాజాన్ని మార్చిన ధీరోదాత్త ప్రవక్త ముహమ్మద్(స).ఆయన సత్యసంధతను,కరుణను ప్రత్యక్షంగా పొందిన ఆయన అనుచరులు తమపై అరబ్బు సర్దార్ల నుండి ఎన్ని విపత్తులు వచ్చినా ,చివరికి ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించారే తప్ప ప్రవక్తను వీడలేదు.అరేబియా సర్దార్లు ఖబ్బాబ్ బిన్ అర్త్ అనే ప్రవక్త సహచరుడ్ని కణకణలాడే నిప్పు కణాలపై నిలబెట్టి అతని శరీరం లోని కండరాలను క్రూరంగా కోస్తూ ఇప్పుడు నీకేమనిపిస్తుంది?నీ స్థానంలో ముహమ్మద్ ఉండి నీకు నీ పిల్లాజెల్లలతో సుఖంగా ఉండాలని లేదా?అంటూ అవహేళన చేస్తుంటే అతను -నేనే కాదు యావత్ నా కుటుంబాన్ని ముహమ్మద్(స)చూపిన మార్గంలో ధారపోసేందుకు సిద్ధమే తప్ప తన ప్రవక్తకు చిన్న ముల్లు గుచ్చుకున్నా సహించలేనని బదులిస్తాడు.అందుకే ప్రసిద్ధ భారతీయ రచయిత దివాన్ చంద్ శర్మ తన"పాఫెట్స్ ఆఫ ది ఈస్ట్"లో "ముహమ్మద్ దయాస్వరూపుడు.ఆయన ప్రభావాన్ని ఆయన చుట్టూ ఉండే వారు గ్రహించారు.మరెప్పుడూ దాన్ని మరువలేకపోయారు"అంటాడు. ప్రపంచానికి మానవీయ,ఆర్థిక, సామాజిక, రాజకీయ,సాంస్కృతిక,నైతిక విలువలను బోధించిన అంతిమ దైవప్రవక్త తుదిశ్వాస విడిచే సమయంలో ఆయన ఒంటిపై ఉన్న బట్టలకు ఎన్నో అతుకులు.ఇంట్లో దీపం వెలిగించేందుకు నూనె లేని పరిస్థితి. కానీ ఆయన వెలిగించిన జ్ఞానజ్యోతి భూమి మూలమూలల్లోకీ ప్రసరించడం మానవజాతి చరిత్రలోనే ఓ మహాద్భుతం.

## మెటీరియల్ సైన్స్ తో విప్లవాత్మక ప్రగతి

## -ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రెసిడెంట్ ఉమేష్ వాగ్మారే




అమరావతి: మెటీరియల్ సైన్స్ తో అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక ప్రగతి సాధ్యమని బెంగళూరు ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రెసిడెంట్, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఉమేష్ వాగ్మారే అభిప్రాయపడ్డారు. పాలిమర్స్, సిరామిక్స్, ఐరన్, స్టీల్ వంటి మెటీరియల్స్ తో ముడిపడ్డ వివిధ రంగాలు ఎంతో పురోగతిని సాధించాయని పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో శుక్రవారం మెటీరియల్స్-టెక్నాలజీపై జరిగిన చర్చాగోష్ఠిలో డాక్టర్ ఉమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విశిష్ట ప్రసంగాన్ని అందించారు. వివిధ రకాల రసాయన మూలకాలు, వాటి స్వరూపాలు, ప్రయోజనాలు, సొసైటీ ప్రగతికి దోహదపడ్డ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కంప్యూటేషనల్ అండ్ ఇంటిగ్రేటెడ్ సైన్సెస్ సెంటరు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లకు నూతన పరిశోధనలు, ఆవిష్కరణలఅంశాల్లో పలు సూచనలు చేశారు. దేశ సమగ్ర ప్రగతికి దోహదపడే వినూత్న కార్యక్రమాలలో నిమగ్నమయ్యేలా పరిశోధకులు, విద్యార్థులను ప్రేరేపించడం యూనివర్సిటీ విశిష్ట ఉపన్యాస కార్యక్రమ లక్ష్యమని ఎస్ఆర్ఎం వర్సిటీ సలహాదారు డాక్టర్ వజ్జా సాంబశివరావు పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ వాగ్మారే సమాధానాలు ఇచ్చారు.. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమకుమార్, డీన్ డాక్టర్ రంజిత్ చాపాలు ముఖ్య అతిథి. డాక్టర్ వాగ్మారేకు జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ14గా నారా లోకేష్..

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఏపీ సీఐడీ ఏ14గా పేర్కొంది. ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన మెమోలో ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఇక, ఈ కేసులో ఏపీ సీఐడీ అధికారులు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు పలువురిని నిందితులుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చంద్రబాబు నాయుడు ఇటీవల హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. టీడీపీ నేతల ఆధీనంలో ఉన్న భూముల విలువను పెంచేందుకు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అసలు డిజైన్‌ను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్పులు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద గతేడాది ఏప్రిల్‌లో సీఐడీ కేసు నమోదు చేసింది. చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, నారా లోకేష్, లింగమనేని గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చెందిన వ్యాపారవేత్తలు లింగమనేని రమేష్, లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్, ఆర్‌కె హౌసింగ్ లిమిటెడ్‌కి చెందిన కేపీవీ అంజనీ కుమార్, రామ కృష్ణ హౌసింగ్ ప్రై. లిమిటెడ్, హెరిటేజ్ ఫుడ్స్ ప్రై. లిమిటెడ్‌లతో పాటు ఇతరులను ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు..

అమరావతి క్యాపిటల్ సిటీ మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్), సీడ్ క్యాపిటల్‌ల అలైన్‌మెంట్‌లను ఉద్దేశపూర్వకంగా, గణించిన పద్ధతిలో నారాయణ గ్రూప్ సంస్థలకు అనవసరమైన సంపదను అందించేందుకు చంద్రబాబు నాయుడు, నారాయణ కుట్ర పన్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు..


RAJADHANIVARTALU.COM

Ayurvedic Consultation
Dr. Viswanath
9393990138



## RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్: info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్** **ప్రో.మల్లవరపు రమేష్ బాబు** **మంగళగిరి 981075683,652246869**
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్, 001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

- **Apartment for Sale**
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750 Northeast facing * Car parking available * 3rd floor, 3 bed rooms #Apartment construction in 2017, 4 years old, Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

**CONTRACT PROJECT JOBS**

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com


## జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్స్ తో సత్తా చాటిన న్యూ షావోలిన్ కుంగ్ ఫూ



తెలంగాణ రాష్ట్రం 21వ జాతీయ స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలను మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీమ్ సభ్యులు బూడిద సైదులు నిర్వహించిన టోర్నమెంట్లో మన చిలకలూరిపేట, న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ విద్యార్థి,విద్యార్థినీలు పాల్గొని కటా మరియు స్పారింగ్ విభాగం లో పాల్గొని 10 బంగారు పతకాలు సాధించి గెలిచిన అకాడమీ విద్యార్థులు అఫియ, సమీర్,షణ్ముఖ,సోహెల్, తేజ,పూజిత, తన్విర్,సంజెయ్,తాహిర్,ఖాజా పాల్గొని బహుమతులు సాధించారు.

స్థానిక సి.ఆర్ క్లబ్ లో గెలిచిన విద్యార్థులను అభినందన కార్యక్రమం స్థానిక చిలకలూరిపేట సి.ఆర్ క్లబ్ నందు నిర్వహిస్తున్న న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమములో క్లబ్ పెద్దలు,పేరెంట్స్ గెలిచిన విద్యార్థులను, వీరికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ ను అభినందించారు అకాడమి మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంత ప్రజల ఆదరాభిమానాలతో ,విద్యార్థుల తల్లితండ్రుల ప్రోత్సహము తో నే మేము అకాడమీ ని ఉన్నతస్థాయి లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

అలానే మార్షల్ ఆర్ట్స్ మనకు మన పిల్లలకు చాల అవసరమని ఇబ్బందులుపడే పరిస్థితి కానీ, పిల్లల కు కనీసం ఒక గంటపాటు వారికీ మార్షల్ ఆర్ట్స్ నేర్పితే వారికీ మానసిక ఉల్లాసానికి,వికాసానికి,దృఢత్వానికి ఉపయోగమని తెలిపారు.

మార్షల్ ఆర్ట్స్ వయసుతో పనిలేదు. ప్రతివక్కరు నేర్చుకోవచ్చు అని తెలియజేసారు. ప్రతిరోజు స్థానిక సి.ఆర్కెయూబ్ నందు ఉచితముగా శిక్షణ ఇస్తున్నాము అని తెలిజేశారు. ఈ కార్యక్రములో సీనియర్ కుంగ్ ఫూ మాస్టర్ దరియావలి,అకాడమీ ఆర్గనైజర్ కురిచేటి బ్రహమ్మయ్య, అకాడమీ మాస్టర్స్ బత్తుల విక్రమ్,యడ్ల సురేష్,పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, ఇన్ స్ట్రక్టర్స్ దుర్గాప్రసాద్,రబ్బానీ, బ్లాక్ బెల్టర్స్ సాకేత్, కమురుద్దీన్,సుధీర్ , విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan